ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
గురువారం 19 జూన్ 2025



నిర్మాణ బాధ్యతలు లబ్ధిదారులకే..

- డబుల్ బెడ్‌రూం ఇళ్లపై బీఎల్‌సీ విధానం
- ఇందిరమ్మకు తోడుగా 'డబుల్' ఆశలు
- అసంపూర్తిగా మిగిలిన డబుల్ ఇళ్ల కేటాయింపుపై కసరత్తు
- జిల్లాకు రెండు విడతలుగా 7,846 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తులు 1,07,398

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా భావిస్తున్న ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. మొదటి, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఇచ్చారు.. ఇదే క్రమంలో గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కొన్ని పూర్తిచేసి పంపిణీ చేయగా, మరికొన్ని నిర్మాణదశలో అసంపూర్తిగా మిగిలి పోయాయి. వీటిని కూడా బీఎల్‌సీ(బెనిఫిషి యరీ లెడ్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో పూర్తిచేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు లబ్ధిదారులను ఎంపికచేసే దిశగా కసరత్తు ప్రారంభించారు. ఒక్కో ఇంటికి గరిష్ఠంగా రూ.5 లక్షల వరకు నిధులు కేటాయించి లబ్ధిదారుడే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం నిర్ణ యించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తులు 1,07,398 ఉన్నాయి. ఇందులో ఎల్-1,2,3 కేటగిరిగా విభజించారు. ఎల్ 1లో 4,653 దరఖాస్తులు, ఎల్2లో 1,415 దరఖాస్తులు, ఎల్ 3లో 3,287 దరఖాస్తులను గుర్తించి ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మా ణానికి నాలుగు విడతలుగా రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలో తొలి ప్రాధాన్యతగా నిరుపేదలు, దళితులు, గిరిజను లు వ్యవసాయకూలీలు, పారిశుధ్యకార్మికులు, దివ్యాం గులు, ఒంటరిమహిళలు, ట్రాన్స్ జెండర్‌లకు ప్రాధా న్యం ఇచ్చారు. లబ్ధిదారుల్లో దివ్యాంగులకు 5శాతం, ఎస్సీలకు 20శాతం, ఎస్టీలకు10 శాతం, బీసీ మైనార్టీలకు 50శాతం, జనరల్ కేటగిరీ కింద 15శాతం చొప్పున ఇళ్లను కేటాయించారు.

ఇంటి నిర్మాణంలో పునాదిస్థాయిలో రూ లక్ష, రెండవ దశలో రూ 1.25 లక్షలు, మూడవదశలో స్లాబ్‌కు రూ 1.75 లక్షలు, ఫినిషింగ్, ఇతరదశలకు రూలక్ష చొప్పున అందించ నున్నారు. ఇందులో ఎల్-1 దరఖాస్తుదారులకు మొద టి ప్రాధాన్యం కల్పించారు. సొంత స్థలం ఉండి గుడిసె, రేకుల షెడ్డు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. మొదటి, రెండవ దశలో జిల్లాలో 7,846ఇల్లు మంజూరు చేయగా, 4,110 ఇళ్ల నిర్మాణాలకు ముగ్గు పోశారు. ఇందులో 203 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. ఎల్ -2లో స్థలం లేక అద్దె ఇళ్లలో ఉంటున్న వారిని చేర్చారు. ఎల్ -2లో ఉన్న వారికి అసం పూర్తిగా మిగిలిపోయిన డబుల్ ఇళ్లను కేటాయించాలని నిర్ణయించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తమవుతోంది. బీఎల్‌సీ విధానంతో లబ్ధిదారులు నిర్మించుకో వడానికి రూ.5లక్షల వరకు గరిష్ఠంగా నిధులు ఇవ్వనున్నారు. ఎన్నో రోజులుగా పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై ఇంకా మార్గద ర్శకా లు ఏవిధంగా ఉండబోతున్నాయనే దానిపై లబ్ధిదారుల్లో ఆసక్తి ఏర్పడింది.

జిల్లాకు 6,886 డబుల్ బెడ్‌రూం ఇళ్లు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో 12మండలాలు, సిరిసిల్ల, వేముల వాడ రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 6,886 డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరు చేశారు. ఇందుకోసం రూ 374.41కోట్ల నిధులు వ్యయంగా నిర్ణయించారు. ఇందులో 5,437 ఇళ్లకు మాత్రమే టెండర్ ప్రక్రియపూర్తి చేశారు. 4,248ఇళ్ల నిర్మాణాలు చేపట్టి, 3,546 ఇళ్లు పూర్తి చేశారు. ఇందులో 3,448 ఇళ్లను లబ్ధిదారులకు అందించారు. రూ188.49 కోట్లు ఖర్చు చేశారు. 702ఇళ్లు నిర్మాణ దశలోనే ఆగి పోయాయి. కొన్నిఇళ్లు దాదాపు పూర్తయినా మౌలిక సదుపాయాలు లేక పంపిణీకి నోచు కోవడం లేదు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నూ ఇళ్ల నిర్మాణాలు పూర్తయినా అనేక వివా దాల మధ్య అందించడం లేదు. పూర్తయిన ఇళ్ల కేటాయింపులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకోవడమే కాకుండా అసాంఘీక కార్యకలా పాలకు అడ్డాగా మారాయి. జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో... మిగతా 8లో

కుంటయ్య కుటుంబానికి బీఆర్‌ఎస్ అండ..

- సిరిసిల్ల ఎమ్మెల్యే, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కుంటయ్య పార్థివదేహంపై పూలమాల వేస్తున్న కేటీఆర్

సిరిసిల్ల టౌన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ మాజీ ఎంపీటీసీ కరకవేణి కుంటయ్య కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్ మాజీ ఎంపీటీసీ కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడగా బుధవారం ఉదయం సిరిసిల్లకు కేటీఆర్ హుటాహుటిన చేరుకొని సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని కుంటయ్య పార్థివదేహంపై పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడే ఉన్న కుంటయ్య కుటుంబం సభ్యులను కేటీఆర్ పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా విలేకరు లతో కేటీఆర్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీలో కుంటయ్య నిబద్ధతగల నాయ కుడిగా, నిఖార్సైన గులాబీ సైనికుడిగా పని చేశాడని అన్నారు. ఈ ఆపద సమ యంలో కుంటయ్య కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని అన్నారు. కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని, కుంటయ్య పెద్దక ర్మ జరిగేదాక బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం అన్ని పనులను దగ్గరుండి చూసుకుంటుందన్నారు. కుంటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని అన్నారు. కుంటయ్య ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు చేయ డంతో పాటు ఆ కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కుంట య్య కుటుంబాన్ని పరామార్శించిన వారిలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగ య్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ ఎమ్మెల్యే సుంక రవి శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ జిల్లా, మండల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

నిర్వాసితులతో అధికారుల తీరు సరికాదు

- బాధితులకు న్యాయమైన పరిహారం అందించాలి - బీఆర్‌ఎస్ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ప్రత్యర్థి దేశాలతో యుద్ధం చేసే సమయంలో వ్యవహరించే విధంగానే వేములవా డ ప్రధాన రహదారి విస్తరణ నిర్వాసితులతో అధికారులు వ్యవ హరిస్తున్నారని బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనరసింహారావు మాట్లాడు తూ రోడ్డు వెడల్పు నిర్వాసితులతో అధికారులు వ్యవహరించిన తీరు పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు, భవనాలు కోల్పోతున్న నిర్వాసితులకు తగి న పరిహారం అందించకుండానే, వారికి తగినంత సమయం ఇవ్వకుండానే తెల్లవారుజామునే ప్రొక్లెయిన్లతో వచ్చి కూల్చివే తలు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇళ్లలోని సామగ్రిని తరలించక ముందే వందలాది మంది పోలీసులతో వచ్చి బలవంతంగా ఇళ్లు కూల్చివేయాల్సినంత అవసరం ఏం వచ్చిందని నిలదీశారు. ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల పట్ల అధికార యంత్రాంగం కనీస మానవతా దృక్పథంతో వ్యవహ రించలేదని, ఏమాత్రం సమయం ఇవ్వకుండానే ఇళ్లు, దుకాణాల్లో సామగ్రి ఉండగానే బలవంతంగా కూల్చివేతలు ప్రారంభించారని విమ ర్శించారు. రహదారి విస్తరణకు తాము వ్యతిరేకం కాదని నిర్వాసితులు సైతం పదేపదే చెబుతున్నప్పటికీ మానవీయ కోణంలో ఆలోచించి తగినంత గడువు ఇచ్చిన తర్వాత కూల్చివేతలు ప్రారంభించేందుకు చొరవ చూపించాల్సిన స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్వాసితులతో కనీసం సమావేశం కావడానికి కూడా ఇష్టపడలేదని, వారి బాధలను, మనోవేదనను అర్థం చేసుకునేందుకు ప్రయత్నించలేదని ఆరోపించారు. నిర్వాసితులకు చదరపు అడుగుకు 30 వేల రూపాయల చొప్పున పరి హారం చెల్లిస్తామని ముందుగా ప్రకటించిన అధికారులు, ఆ తర్వాత పత్తా లేకుండా పోయారని, పరిహారం గురించి నిర్వాసితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినప్పటికీ అధికారులు స్పం దించలేదని, ఇళ్లు కోల్పోతున్న వారికి పరిహారం చెల్లించే విషయంలో, పరిహారానికి సంబంధించిన తగిన సమాచారం అందించే విషయంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. వేముల వాడ ప్రధాన రహదారి విస్తరణ సందర్భంగా అధికారులు వ్యవహరిం చిన తీరుతో తాము ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాచరికంలో ఉన్నామా అనే అనుమానం తలెత్తుతోందని లక్ష్మీనరసింహారావు అన్నా రు. పరిహారం చెల్లింపు విషయంలోనూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని, ఒకరికి కేవలం 11వేల రూపాయల చొప్పున లెక్కిం చగా, మరొకరికి లక్ష యాభై ఆరు వేల రూపాయల చొప్పున చెల్లించా రని, ఇంత తేడా ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు నిర్వాసి తులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా మోసం చేసిందని, బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ కోసం, రాజ న్న ఆలయ విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణలో ఒక్కరు కూడా బాధపడకుండా సమన్వయంతో వ్యవహరించామని, న్యాయమైన పరి హారం అందజేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కోడెల సంరక్షణకు గోశాల ఏర్పాటు చేయాలన్న ప్ర భుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కోడెల విషయంలో తాము చేసి న పోరాటం వల్లనే ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న దన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి వి జయ్, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేష్, సీనియర్ నాయకు లు కొండ కనుకయ్య, ముద్రకోల వెంకటేశం, గుడిసె సదానందం, కు మ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, సయ్యద్ బాబా, వెంకట్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే దాడులు..

- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి



మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

సిరిసిల్ల టౌన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేటు విద్యా సంస్థలపై దాడులు చేస్తామని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. బుధవారం సిరిసి ల్ల పట్టణం కార్మిక భవనంలో విలేకరుల సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో గురుకులాలు, బెస్టు అవలేబుల్ స్కీమ్ పాఠశాలలు ప్రభుత్వం నిర్లక్ష్యంతో మూతబడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకాయిలు ఉన్నాయని, ప్రభుత్వం విడుదల చేయా లని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలలో రూ. 5లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వాలన్నారు. విద్యార్థుల బస్సు చార్జీలు పెంచడం సరి కాదని ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారాని కి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సి టీలలో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని త్వరగా భర్తీచేయాలన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలో నాణ్యమైన ఆహారం అందించేలా కృషి చేయాలన్నారు. గురుకులాలో విద్యార్థులు లేరని సాకుతో ప్రభుత్వం 12 ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలన్నారు. రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశా లలు, కళాశాలల గుర్తింపును రద్దుచేయాలని, నిబంధనలను పాటిం చని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఎట్టి పరిస్థితుల్లో పెంచవద్దని బీ కేటగిరి సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న కళాశాలలను బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాకేష్, కార్యదర్శి మంద అనిల్‌కుమార్, సహాయ కార్యదర్శి సొల్లు సాయి, మ నల రజనీకాంత్, మెతుకు అంజయ్ పాల్గొన్నారు.

సీనియర్ సర్జన్ డాక్టర్ రవీందర్‌రావు మృతి



రవీందర్‌రావు(ఫైల్)

సుభాష్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సీనియర్ జనరల్ సర్జన్, ప్రతిమ మెడికల్ కాలేజ్ డీఎంఈ డాక్టర్ రవీందర్‌రావు(75) బుధ వారం రాత్రి 9 గంటలకు మృతి చెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన రవీంద్రరావు కరీం నగర్‌లో స్థిరపడి జనరల్ సర్జన్‌గా వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ప్రతిమ మెడికల్ కాలేజీలో డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)గా సేవలందిస్తున్నారు. ఆయన మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావుకు బావమరిది. క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న రవీంద్రరావు హైదరాబాద్‌లోని బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. డాక్టర్ రవీందర్ రావు మరణంపై ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎన్ రావు, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘు రామన్, ఇతర వైద్యులు తమ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ రవీందర్‌రావు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం కోరెంలో గురువారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని నిజామాబాద్ గ్రామంలో మీకోసం పోలీస్ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జూదం, గంజాయి, అక్రమ మద్యం, రోడ్డు ప్రమాదాలు, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు, 18 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులు వాహనం నడిపితే శిక్షలు తప్పవన్నారు. యువకులకు, గ్రామస్థులకు చట్టాల్లో విధి విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

ఇల్లంతకుంట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దా తలు ముందుకు రావడం అభినందనీయం అని ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొ న్నారు. మండలంలోని దాచారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామరక్షణ కోసం నిఘా వ్యవస్థను ప టిష్ఠం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. సాంకేతికతను అవసరం మేరకు వినియోగించాలని, దేని ని అతిగా వాడవద్దన్నారు. పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన గొడుగు భావనను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాలలో అక్షరా భ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలగౌడ్, డీ టీఎఫ్ మండల అధ్యక్షుడు తూముకుంట నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చెప్యా ల గంగాధర్, మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి, ఉస్మానియా యూనివర్సిటీ వి ద్యార్థి సంఘ నాయకుడు కొమ్ముల నర్సింహులతో పాటు తల్లిదండ్రులు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

మిడ్ మానేరును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

బోయినపల్లి జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం సాకుతో మిడ్ మానేరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టును స్థానిక బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుంకే రవిశంకర్ బుధవారం సందర్శించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ హయాంలో మండుటెండల్లో సైతం మిడ్ మానేరు ప్రాజెక్టు నిండుకుండలా ఉండేన్నారు. అంతేకాకుండా చెరువులు, కుంటలు సైతం మత్తడి పారుతుండేన్నారు. బీఆర్‌ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పెంచుకొని మరమ్మతులు చేపట్టాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు గాలికి వదిలేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గుంటి శంకర్ తదితరులున్నారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి..

- జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం



వీర్నపల్లిలో సరుకులను పరిశీలిస్తున్న లక్ష్మీరాజం

8

ప్లాంటేషన్ సర్వేను అడ్డుకున్న పోడు రైతులు

- వెనుదిరిగిన అటవీశాఖ అధికారులు



రైతులతో మాట్లాడుతున్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి పద్మలత

6

కారు బీభత్సం..

- ఇద్దరి మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు

రైతుల ఖాతాల్లో 'రైతు భరోసా' డబ్బులు జమ

- జిల్లాలో 97 వేల 841 మంది ఖాతాల్లో రూ.73 కోట్లు..

- కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ వానాకాలం సీజన్ లో సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులను విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలోని 13మండలాల్లో ఇప్పటివరకు 97వేల 841 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.73 కోట్లు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు.

చిన్నారులకు టీకాలు వేసి పర్యవేక్షించాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత



చిన్నబోనాల సబ్‌హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న డాక్టర్ రజిత

సిరిసిల్ల రూరల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్లలోపు పిల్లలందరికి టీకాలు వేసిన తరువాత సబ్‌హెల్త్ సెంటర్‌లోని రెండు గంటల పాటు పర్యవేక్షించాల, అలాగే రెండు రోజుల పాటు వారికి ఇంటికి వెళ్లి పిల్లలను పరిశీలించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశించారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చిన్నబోనాల గ్రామంలో సబ్‌హెల్త్‌సెంటర్‌ను బుధవారం డాక్టర్ సంపత్‌కుమార్‌తో కలిసి తనిఖీలు చేపట్టారు. సబ్‌హెల్త్ సెంటర్‌లోని రికార్డులను పరిశీలించారు. సబ్ హెల్త్ సెంటర్‌లలో పనిచేసే సిబ్బంది సక్రమంగా విధులను నిర్వర్తించాలని లే కుంటే వారిపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ నహీంజహన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



వల్లంపట్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇల్లంతకుంట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ ఫారుఖ్ పేర్కొన్నా రు. మండలంలోని వల్లంపట్ల, గొల్లపల్లి గ్రామాలలో బుధవారం రెవెన్యూ సద స్సులు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాబైనామాలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకుంటే విచారణ జరిపి సమస్య పరిష్కరిస్తామ న్నారు. వల్లంపట్ల గ్రామంలో 66 దరఖాస్తులు, గొల్లపల్లి గ్రామంలో 36 దరఖా స్తులు వచ్చాయని, వీటిపై విచారణ జరుపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు సంతోష్‌కుమార్, శశికు మార్, కృష్ణ, సింగారెడ్డిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రంగికి ఏటీసీ మంజూరు..

రుద్రంగి, జూన్ 18 (ఆంధ్రజ్యోత్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ కళాశాలను రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను బుధ వారం జారీ చేసింది. ఏటీసీ ద్వారా 244 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి.

పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో జనవరి, ఫిబ్రవరి 2025లో నిర్వహించిన ఎమ్మెస్సీ (కెమెస్ట్రీ) ఒకటో, మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana.ac.inలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

వ్యాను-కారు ఢీ

● ముగ్గురికి గాయాలు

మల్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్-జగిత్యాల మార్గంలోని కొండగట్టు స్టేజి సమీపంలో బుధవారం డీసీఎం వ్యాన్, కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు నుంచి మధ్యప్రదేశ్‌కు కొబ్బరి బొండాల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్, కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో కారులోని ఇద్దరికి గాయాలు కాగా రహదారి పక్కన నిలుచున్న పెగడపల్లి మండలం నందగిరికి చెందిన మనెమ్మ అనే మహిళకు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని స్థానికులు చికిత్స కోసం జగిత్యాలకు తరలించారు. ప్రమాదంలో కారు, డీసీఎం వ్యాన్ ముందు భాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం అనంతరం డీసీఎం వ్యాన్‌ను పోలీసులు ఠాణాకు తరలించారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

● తప్పిన పెను ప్రమాదం

మానకొండూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ఓ ఆర్టీసీ బస్సు టైరు పగిలి అదుపుతప్పిన సంఘటనలో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన మండలంలోని ముంజంపల్లి గ్రామశివారులో బుధవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు భద్రాచలంకు వెళుతోంది. మానకొండూర్ మండలంలోని ముంజంపల్లి గ్రామశివారుకు రాగానే బస్సు టైరు పగిలింది. దీంతో బస్సు కుడివైపున గల మరో రోడ్డు వైపునకు దూసుకెళ్లి రేయిలింగ్‌కు ఢీకొని ఆగింది. బస్సులో 26 మంది ప్రయాణికులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. పెనుప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

ఓసీపీ-3లో డీజిల్ బోజర్ బోల్తా

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఓసీపీ-3 ప్రాజెక్టులో డీజిల్ బోజర్ బోల్తాపడింది. బుధవారం ప్రాజెక్టులోని క్వారీ నుంచి సర్ఫేస్‌కు వెళ్లే దారిలో డీజిల్ బోజర్ ఇంజన్ ఫెయిల్ కావడంతో దారిలో నిలిచిపోయింది. సుమారు 3వేల లీటర్ల డీజిల్‌తో ఉన్న బోజర్‌నుపార్కింగ్ స్థలానికి గ్రేడర్‌సహాయంతో తరలిస్తుండగా అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాద సమయంలో బోజర్‌లో డ్రైవర్‌తో పాటు ముగ్గురు కార్మికులు ఉన్నారు. ఇద్దరు కార్మికులు వాహనంనుంచి దూకగా, బోజర్‌లో ఉన్న డ్రైవర్‌కు గాయాలయ్యాయి. కండీషన్ సరిగాలేని వాహనం కారణంగా ప్రమాదం జరిగినట్టు కార్మికసంఘాలు ఆరోపిస్తున్నాయి.

యువకుడి ఆత్మహత్య

ఎండపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఎండపల్లి మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక సుధాకర్(28) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల కథనం మేరకు సుధాకర్ అదే గ్రామానికి చెందిన అపూర్వ అనే యువతిని రెండు నెలల క్రితం వివాహం చేసుకున్నాడు. బుధవారం తెల్లవారుజామున సుధాకర్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

ప్రభుత్వ పాఠశాలకు ఊపిరి

● మూతపడే స్థితి నుంచి 30 మంది విద్యార్థులతో కళకళ ● బట్టపల్లిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంటింటా ప్రచారం

సారంగాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మూతపడే స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఊపిరి పోసాడు ఓ ఉపాధ్యాయుడు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం బట్టపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉండేవారు. దీంతో విద్యార్థులను పక్క గ్రామంలో గల పాఠశాలకు పంపి బడిని మూసివేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. దీంతో బట్టపల్లి ఉపాధ్యాయుడు సుధాకర్ ఎలాగైనా బడిని బతికించాలని కంకణం కట్టుకున్నాడు. గ్రామంలో విద్యార్థుల ఇంటింటికీ తిరిగి పోషకులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన ఉంటుందని, పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తారని ప్రభుత్వ పరంగా వచ్చే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాడు. దీంతో గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారు. ప్రస్తుతం బట్టపల్లి ప్రభుత్వ పాఠశాల 30 మంది విద్యార్థులతో కళకళలాడుతోంది. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు అదనంగా మరో టీచర్‌ను కేటాయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



బట్టపల్లి పాఠశాలలో విద్యార్థులతో పోషకులు, ఉపాధ్యాయుడు

పోషకుల్లో ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కల్పించాం

సుధాకర్, బట్టపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు



ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాం. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని భరోసా ఇచ్చాం. ప్రభుత్వ బడుల్లో చదివితే విద్యార్థులకు ఎలాంటి లబ్ధి చేకూరుతుందో అవగాహన కల్పించాం. దీంతో 30 మంది విద్యార్థులను పాఠశాలకు పంపిస్తున్నారు.

నా ఇద్దరు పిల్లలను చేర్పించా

అర్రె ప్రేమానందం, పోషకుడు, బట్టపల్లి గ్రామం



నా ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నా. మా గ్రామంలో అందరూ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించడంతో ఊరిలోని ప్రభుత్వ పాఠశాల మూత పడే పరిస్థితి వచ్చింది. దీంతో ఎలాగైనా పాఠశాలను బతికించాలని గ్రామంలోని తల్లిదండ్రులం సమష్టి నిర్ణయంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాం.

ప్లాంటేషన్ సర్వేను అడ్డుకున్న పోడు రైతులు

● వెనుదిరిగిన అటవీశాఖ అధికారులు

వీర్నపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు ప్లాంటేషన్ కోసం సర్వేచేయడం సరికాదని పోడురైతులు మండిపడ్డారు. వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో 20సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడుభూముల్లో మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు బుధవారం సర్వేచేపట్టారు. విషయం తెలుసుకున్న అన్నికులాల రైతులు అక్కడికి చేరుకొని మొక్కలు నాటొద్దని అధికారులను వేడుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2005సంవత్సరం తర్వాత ఆక్రమణకు గురైన అటవీభూమిలో ప్లాంటేషన్ కోసం సర్వే చేస్తున్నామని అటవీశాఖ సెక్షన్ అధికారి పద్మలత రైతులకు వివరించారు. పోడుపట్టాల కోసం ప్రభుత్వాలను వేడుకుంటున్నామని ఏళ్లక్రితం సాగుచేసిన భూములను అధికారులు సర్వే చేయ డం సరికాదన్నారు. అధికారులు సర్వేను ఆపకపోతే పురుగుల మందు తాగే పరిస్థితి వస్తుందని రైతులు పేర్కొన్నారు. అక్కడి నుంచి రైతులను పంపించేందుకు అటవీ సిబ్బంది ప్రయత్నించినా వినకపోవడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.



సర్వేను అడ్డుకుంటున్న పోడు రైతులు

గౌరెడ్డిపేటలో దొంగల బీభత్సం

● మంగళసూత్రం ఎత్తుకెళ్లిన దుండగులు



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పెద్దపల్లి రూరల్ ఎస్‌ఐ మల్లేష్

పెద్దపల్లి రూరల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో మంగళవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. స్థానికులు, పెద్దపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన సొన్నాయి టంకం లక్ష్మీ రాత్రి నిద్రపోతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి మెడలోఉన్న 20గ్రాముల మంగళసూత్రం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని పలువురు ఇళ్లకు వెళ్లినట్లు తెలుపుతున్నారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి రూరల్ ఎస్‌ఐ మల్లేష్ చేరుకుని డాగ్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు చేయించారు. సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

జగిత్యాల క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లాకేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన యువతి(22) మంగళవారం అదృశ్యం అయ్యింది. యువతి తనఇంటి నుంచి మధ్యాహ్నం బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యంకాలేదు. యువతి తండ్రి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు బుధవారం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

యువకుడిపై దాడి.. కేసు నమోదు

జగిత్యాల క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలజిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయ సమీపంలో పాత పగలు మనుసులో పెట్టుకుని ప్రవీణ్ అనే యువకుడిపై పురుషోత్తం అనే యువకుడు దాడికి పాల్పడ్డాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పురుషోత్తంపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణపోలీసులు పేర్కొన్నారు.

విద్యుత్‌తీగలకు తగిలి కిందపడిన నెమలి

కరీంనగర్ క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీపరిధిలోని లక్ష్మీపూర్‌లో జాతీయపక్షి నెమలి బుధవారం ఇళ్లలోకి వచ్చి విద్యుత్ తీగలకు తగిలి కిందపడిపోయింది. అస్వస్థతకు గురవడంతో గమనించిన స్థానికులు నెమలిని చేరదీసి పోలీసులకు సమా చారం అందించారు. అనంతరం పోలీసులు అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

ఫిట్‌నెస్‌లేని బస్సు సీజ్

తిమ్మాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఫిట్‌నెస్ లేకుండా నడుపుతున్న ఓవిద్యాసంస్థ బస్సును బుధవారం నిర్వహించిన తనిఖీల్లో పట్టుకున్నట్లు ఆర్టీవో శ్రీకాంత్ చక్రవర్తి తెలిపారు. విద్యాసంస్థలు ప్రారంభం అయినప్పటికీ కొన్నివిద్యాసంస్థలు బస్సులను ఇంకా ఫిట్‌నెస్ చేసుకోలేదన్నారు. వాటిపై ప్రత్యేక తనిఖీలుచేపట్టి సంబంధితవిద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మద్యానికి బానిసై ఒకరి బలవన్మరణం

శంకరపట్నం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం మెట్‌పల్లిలో ఓవ్యక్తి మద్యానికి బానిసై ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన క్యాదాసి వీరస్వామి(45) కొన్ని సంవత్సరాల నుంచి తాగుడుకు బానిసయ్యాడు. ప్రతిరోజు తాగి ఇంటికి వచ్చేవాడు. రోజూ లాగానే బుధవారం కూడా తాగి ఇంటికి వచ్చాడు. మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కూతురు ఇంట్లోకి వెళ్లి చూడగా తండ్రి ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆమె అరుస్తూ చుట్టు పక్కల వాళ్లను పిలిచి కిందకు దించగా అప్పటికే వీరస్వామి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవపరీక్షకోసం హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య

సైదాపూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలో పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గాజుల మొగిలయ్య(78) అనే వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కాళ్ల నొప్పులు భరించలేక ఒకరి ఆత్మహత్య

మల్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం కొండగట్టుకు చెందిన కదురుక గంగరాజం(59) అనేవ్యక్తి బుధవారం క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాలప్రకారం.. కొండగట్టుకుచెందిన కదురుక గంగరాజం కొంత కాలంగా కాళ్లకు తీవ్రబొబ్బలు వచ్చి నొప్పితో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో నొప్పిభరించలేక బుధవారం మధ్యాహ్నం ఘాట్‌రోడ్డు మధ్యల గుట్ట సమీపంలో క్రిమిసంహారక మందు తాగి పడి ఉన్నాడు. స్థానికులుగమనించి 108లో చికిత్సకోసం జగిత్యాలకు తరలించారు. అక్కడచికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య గంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్యాయత్నం

హుజూరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం హుజూరాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా నకిరేకల్‌కి చెందిన శివరాత్రి సైదులు హుజూరాబాద్‌లో బావులు తవ్వుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఇంట్లో కుటుంబ కలహాలతో గొడవలు జరుగుతున్నాయి. దీంతో విరక్తి చెందిన సైదులు బోర్నపల్లి కాకతీయకాలువలో దూకాడు. కాలువలో నీరు లేకపోవడంతో ప్రాణా పాయం తప్పింది. గమనించిన స్థానికులు, అగ్నిమాపకసిబ్బంది సైదులును కాలువలోనుంచి బయటకుతీసి 108లో హుజూరాబాద్‌ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

సిరిసిల్ల క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని రగుడు శివారులో ఈనెల10న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుగ్గిళ్ల అరుణ్‌కుమార్(22) అనేయువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. స్థానికులు వివరాల ప్రకారం... తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల బాలరాజు చిన్నకుమారుడు అరుణ్‌కుమార్‌తోపాటు మరో యువకుడు రాజు సిరిసిల్ల నుంచి వేములవాడకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రగుడు శివారులో కారుఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలైన అరుణ్‌కుమార్ హైదరాబాద్‌లో వారంరోజులుగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు టౌన్‌సీఐ కృష్ణ తెలిపారు.



అరుణ్‌కుమార్(ఫైల్)

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్యాయత్నం

● చికిత్స పొందుతూ మృతి

గంగాధర, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం కొండన్నపల్లికి చెందిన వృద్ధుడు చికిత్సపొందుతూ మృతిచెందినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఆయన వివరాలప్రకారం.. గ్రామానికిచెందిన రేండ్ల రామస్వామి(74) కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పి, మోకాళ్లనొప్పులతో బాధపడుతున్నాడు. ఎన్నిఆస్పత్రుల్లో చూపించినా ఉపశమనం లేకపోవ డంతో తీవ్రమనస్థాపానికిగురై జీవితంపై విరక్తితో ఈనెల16న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం కరీంనగర్ తరలించారు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి ఈనెల17న మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి

● ఇచ్చిన హామీలు అమలుచేసే శక్తినివ్వాలని కోరా



శ్రీవారి ఆలయం ఆవరణలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, తదితరులు

తిరుమల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేసే శక్తినివ్వాలని శ్రీవారిని కోరుకున్నట్టు మంత్రి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర క్యాబినేట్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శ్రీవారి ఆశీస్సుల కోసం వచ్చానన్నారు. ఆరు గ్యారెంటీల పథకాలకు శ్రీవారు, అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రిగా తనకు ధైర్యాన్ని, ఆశీర్వాదాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్టు చెప్పారు. సామాన్య పార్టీ కార్యకర్తగా ఉండే తనకు మంత్రిగా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు.

ఝాన్సీలక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం

జగిత్యాల అగ్రికల్చర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి సాహసం స్ఫూర్తిదాయకం అని భారత్ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీకౌన్సిలర్ ఏసీఎస్ రాజు అన్నారు. ఝాన్సీలక్ష్మీబాయి వర్థంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ యుద్ధసమయంలో ఝాన్సీలక్ష్మీబాయి చూపిన తెగువ, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో సంఘబాధ్యులు అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, నారెందుల శ్రీనివాస్, వేముల దేవరాజం, వేముల పోచమల్లు, ఎద్మల వెంకటరెడ్డి, మల్లిఖార్జున్, రాజేశ్వర్‌రావు, విఠల్, బాలన్న, రాపర్తి రవి, వీరన్న, భూమన్న, శ్రీనివాస్, అంజన్న, గంగాధర్, రామచంద్రం, నరేందర్, అశోక్ తదితరులున్నారు.

కారు బీభత్సం..

● ఇద్దరి మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు



ప్రమాదానికి కారణమైన కారు



పండరీనాథ్(ఫైల్)

వేములవాడ టౌన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కారు బీభత్సం సృష్టించడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల వేములవాడ మండలం రుద్రవరం, ఆరెపల్లి గ్రామాల్లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు తమ కారు(టీఎస్08 జీజే8526)లో వేములవాడ నుంచి మద్యం సేవించి అతివేగంగా కరీంనగర్ వైపు వెళుతూ రుద్రవరం గ్రామ సమీపంలో నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న దర్శి(35) అనే కార్మికుడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కారు ఆగకుండా అదే అతివేగంతో వెళ్లి పక్కనున్న ఆరెపల్లి గ్రామంలో ద్విచక్రవాహనంపై కరీంనగర్ నుంచి వస్తున్న వేములవాడ పట్టణానికి మల్యాల పండరీనాథ్(72), అతడి మిత్రుడు చందులను ఢీకొట్టింది. ఈ సంఘటనలో పండరీనాథ్ అక్కడికక్కడే మృతిచెందగా, చందు కాలు విరిగి తీవ్రగాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ఒకరు పరారీలో ఉండగా, మరో వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన జరిగిన తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుల్లో దర్శి స్థానిక ఇటుక బట్టీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. దర్శి స్వగ్రామం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు అని స్థానికులు చెబుతున్నారు.

133.8 కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు



పట్టుకున్న గంజాయిని సీపీ గౌస్ ఆలం సమక్షంలో ఇన్సినేటర్‌లో దహనం చేస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన 133.8 కిలోల నిషేధిత గంజాయిని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, డ్రగ్‌డిస్పోజల్ కమిటీ సమక్షంలో బుధవారం దహనం చేశారు. మానకొండూర్ మండలం ఈదుల గట్టెపల్లిలోని వెంకటరమణ ఇన్సినేటర్‌లో నిబంధనల మేరకు దహనం చేసినట్లు అధికారుల తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్ కుమార్, సీఐలు పుల్లయ్య, సంజీవ్, రజనీకాంత్, ఇన్సినేటర్ ప్లాంట్‌కు చెందిన ప్రతినిధి తిరుపతి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలోని బంగారం చోరీ

మంథనిరూరల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి బంగారం చోరీ చేశాడు. ధర్మారం గ్రామంలో కందుకూరి లక్ష్మి అనే వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తుండగా బుధవారం తెల్లవారుజామున సుమారు 3గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలో ఉన్న రెండున్న తులాల బంగారం తాడును ఎత్తుకెళ్లాడు. లక్ష్మి భర్త, కుమారులు మరణించారు. పోలీసులకు సమాచారం అందించగా గ్రామంలో విచారణ చేపట్టారు.

గంజాయి పట్టివేత



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ కోటేశ్వర్

కరీంనగర్ క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ అవుట్ గేట్ వద్ద కిలో 180 గ్రాముల గంజాయిని బుధవారం పట్టుకున్నట్లు వన్‌టౌన్ సీఐ కోటేశ్వర్ తెలిపారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికిచెందిన కొంటు అనిల్‌కుమార్, సుభాష్‌నగర్‌కుచెందిన నీర్ల వంశీకృష్ణ వద్ద గంజాయి పట్టుబడిందని, వారిద్దరిని అరెస్టుచేశామని పేర్కొన్నారు. నిందితులు ఇద్దరుకొంతకాలంగా గంజాయికి అలవాటుపడ్డారని, ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకొస్తుండగా కరీంనగర్ బస్టాండ్ అవుట్‌గేట్ వద్ద ఎస్సైలు రాజన్న, శేఖర్, భాస్కర్‌రెడ్డి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. గంజాయితోపాటు సెల్‌ఫోన్ సీజ్ చేసినట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌రూరల్ మండలం తీగలగుట్టపల్లి వద్ద బుధవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు సీఐ నిరంజన్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. ట్రాక్టర్ యజమాని కోండ్ర కృష్ణపై కేసునమోదు చేసినట్లు, కోర్టులో హాజరుపర్చనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తపల్లిమండలం చింతకుంటవద్ద అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒకట్రాక్టర్‌ను కొత్తపల్లిపోలీసులు బుధవారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌డ్రైవర్‌పై కేసునమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మానకొండూర్‌లో నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

మానకొండూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను బుధవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి మానకొండూర్ గ్రామశివారులో పట్టుకొని ట్రాక్టర్లను పోలీసుస్టేషన్‌కు తరలించారు. అనంతరం వాహనాలను సీజ్ చేసి యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐతెలిపారు.

ఎస్సారార్‌లో కొత్తగా బీకామ్ రిటైల్ ఆపరేషన్స్ డిగ్రీ కోర్సు


గణేశ్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(అటానమస్) 2025-26 విద్యాసంవత్సరం నుంచి బీకామ్ రిటైల్ ఆపరేషన్స్ అనే కొత్త డిగ్రీ కోర్సు పెట్టనున్నారు. దోస్త్ రెండో విడతలో అనుమతి లభించినట్లు, 60 సీట్లతో ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఆధునిక పోటీ ప్రపంచంలో రిటైల్ రంగం ప్రాధాన్యం దృష్ట్యా కోర్సు రూపొందించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్‌లో ఏ గ్రూపు చదివినా కోర్సుకు అర్హులని తెలిపారు. కోర్సుతో విద్యార్థులకు రిటైల్ రంగంలో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. వివరాలకు 98665714 41, 9959 838049, 8341858459నంబర్లలోగానీ, కళాశాల దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను గానీ సంప్రదించాలని సూచించారు.

సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గణేశ్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యూపీఎస్సీ-సీఎస్ఏటీ-2025 (సివిల్ సర్వీసెస్ పరీక్ష) కోసం ఉచిత శిక్షణకు దఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా శాఖ ఎస్సీ స్టడీ సర్కిల్, డైరెక్టర్ బండ శ్రీనివాస్ తెలిపారు. బంజారాహిల్స్ హైదరాబాద్‌లో శిక్షణతో భోజన వసతి ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. http://tsstudy-circle.co.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 040-23546552, 8121626423 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

చదువుదాం.. చదివిద్దాం..



నేడు జాతీయ పఠనా దినోత్సవం



కరీంనగర్ కల్చరల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): శరీరానికి వ్యాయామం ఎలా అవసరమో మనసుకు చదవడం కూడా అంతేనని ఆంగ్ల వ్యాసకర్త, కవి, నాటక రచయిత జోసెఫ్ అడిసన్ అన్నారు. చదవడం వల్ల మెదడు సామర్థ్యం, పనితీరు మెరుగుపడుతుంది. ఈ దిశలో ఇంటర్‌నెట్ ఆధిపత్యం ఉన్న కాలంలో కూడా ప్రజల్లో చదివే అలవాటును ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, పుస్తకాల ప్రాధాన్యం గురించి అవగాహన పెంచడానికి ప్రతీ సంవత్సరం జూన్ 19న జాతీయ పఠన దినోత్సవాన్ని జరుపుకుంటారు. పఠన దినోత్సవం తర్వాత వారం పఠన వారంగా జరుపుకుంటారు.

పఠన దినోత్సవం పుట్టిందిలా..

కేరళలో గ్రంధాలయ, అక్షరాస్యతా ఉద్యమ పితామహుడు పుతువాయిల్ నారాయణ పనికర్ (ఉపాధ్యా యుడు) గౌరవార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దేశంలో అక్షరాస్యత, విద్యను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. వ్యక్తులు, సమాజం పురోగతిని, అభివృద్ధిని సాధించాలంటే పుస్తకాల ద్వారా విద్యను పొందడం చాలా అవసరమని విశ్వసించారు. 1945 లో కేరళలో తొలి ప్రజా గ్రంథాలయాన్ని స్థాపించారు.

చదవడం వల్ల ప్రయోజనాలు

చదవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడుతాయి. కొత్త సమాచారం కొత్త జ్ఞాపకాలను సృష్టిస్తుంది. కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. రచనల పఠన, లిఖనం అలవాటు పెంచుతుంది. స్పష్టంగా సంభాషించవచ్చు. 30 నిముషాలు చదవడంతో హృదయస్పందన రేటు, రక్తపోటు, మానసిక క్షోభ భావనలు తగ్గుతాయి, నిరాశ, మానసిక రుగ్మతలు నశిస్తాయి. చరిత్ర, సైన్స్, సాహిత్యం వంటి విస్తృత శ్రేణి అంశాలపై సమాచారం లభిస్తుంది. వివిధ విషయాలను అన్వేషించడానికి, ప్రపంచం గురించి లోతైన అవగాహన పొందడానికి వీలు కలుగుతుంది.

గ్రంథాలయాల పాత్ర కీలకం..

చదవులో మన ఇంట్లో ఉన్న పుస్తకాలు, దిన, వార, మాస పత్రికలతో పాటు గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి. గ్రంథాలయాల్లో మనకు కావాల్సిన పుస్తకాలు లభిస్తాయి. అక్కడే కాకుండా ఇంటికి పుస్తకాలు తెచ్చుకుని, నచ్చిన అంశాలు, సమాచారాన్ని నోట్ చేసుకొని తిరిగి ఇవ్వవచ్చు.



చదువుతో విజ్ఞానం.. వికాసం
సత్తు మల్లేశం, గ్రంథాలయ సంస్థ చైర్మన్



చదువుతో విజ్ఞానం, వికాసం లభిస్తాయి. గ్రంథాలయంలో ఎప్పటికప్పుడు వివిధ రకాల కొత్త పుస్తకాలు, పోటీ పరిక్షల పుస్తకాలు తెప్పిస్తున్నాం. వసతులను మెరుగుపరిచే దిశలో ఉన్నాం. పాఠకుల కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

రోజు కొంతసేపైనా చదువుతా..
అన్నవరం దేవేందర్, కవి, రచయిత



రోజూ కొంతసేపైనా చదువనిదే నాకు పాలు పోదు. రచయితలు ఇతర రచనలు చదివితేనే వారి సృజనాత్మకత, రచనాశక్తికి పదును పెట్టవచ్చు. పిల్లల నుంచి పెద్దవారి వరకు ఎంతో కొంత సేపు చదవడం నిత్య కృత్యం చేసుకోవాలి.

మానసిక ప్రశాంతత లభిస్తుంది
శ్రీవత్స, విద్యార్థి



నా పాఠ్య పుస్తకాలతో పాటు దిన పత్రిక, ఇతర కథలు, సైన్స్ పుస్తకాలు రోజూ చదువుతాను. ఇలా కొంత సేపైనా చదవడంతో సెల్ ఫోన్, టీవీకి దూరంగా ఉండగలుగుతున్నాను. మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది.

ముల్కనూర్ బ్యాంకు ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానల్ ఏకగ్రీవం

ధ్రువీకరణ పత్రాన్ని అందించిన ఎన్నికల అధికారి



ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లు

భీమదేవరపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు ఎన్నికల్లో ప్రస్తుత బ్యాంకు అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్యానల్‌కు సంబంధించి ఐదుగురు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కోదండరాములు తెలిపారు. ఒకటో వార్డు నుంచి ప్రస్తుత బ్యాంకు అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, రెండో వార్డు నుంచి బొల్లంపల్లి కుమారస్వామి, ఐదో వార్డు నుంచి జి శ్రీనివాస్, తొమ్మిదో వార్డు నుంచి గుర్రాల భాస్కర్‌రెడ్డి, 15వ వార్డు నుంచి కాశిరెడ్డి వసంత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి కోదండరాములు గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు అల్గిరెడ్డి కాశీవిశ్వనాథరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, ఎన్నికల సహాయ అధికారి రవీంద్ర, లోన్ సెక్షన్ మేనేజర్ జి రాజమౌళి, వెంకటేశ్వర్‌రావు, సతీష్, రైతులు పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే ఏకగ్రీవ ఎన్నిక
అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బ్యాంకు అధ్యక్షుడు, ముల్కనూర్

ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంకు ఎన్నికల్లో నా ప్యానల్‌కు చెందిన ఐదుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా గెలిపించినందుకు రైతులకు కృతజ్ఞతలు. ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు. రైతుల సంక్షేమం, వారికి సకాలంలో రుణాలు ఇస్తాము. ముల్కనూర్ బ్యాంకు సభ్యుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా.



ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న ప్రవీణ్‌రెడ్డి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

జగిత్యాల అర్బన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన బీసీ సంఘాల మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేయడం హర్షణీయం అయినప్పటికీ ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదింప జేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తిరుపురం రామచంద్రం, రాచకొండ రోజా ఎలుక బగవాన్, దండుగుల హృషికేష్, అనుమల్ల సంజయ్ స్వామాట్, పాల్గొన్నారు.

ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 2025లో నిర్వహించిన ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్ www.satavahana.ac.inలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఎం ఫార్మసీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్ 2025లో నిర్వహించిన ఎంఫార్మసీ, ఒకటో, మూడో సెమిస్టర్ ఫలితాలను బుధవారం యూని వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. పరీక్షల ఫలితాలు శాతవాహన యూనివర్సిటీ వెబ్‌సైట్ www. satavahana. ac.inలో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

డంప్ యార్డు తరలించాలని నిరసన

సుభాష్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): నగర శివారులోని డంప్‌యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ అలకాపురి కాలనీ మహిళలు బుధవారం 'ఓటు కాదు.. మాకు ఊపిరి కావాలి' అనే పోస్టర్లను ఇళ్లకు అంటించి వినూత్న నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంప్ యార్డు పొగతో ఇబ్బందులు పడుతున్నామని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నామని, ఆసుపత్రుల పాలవుతున్నామని వాపోయారు. డంప్ యార్డును తరలించాలని ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులకు విజ్ఞప్తులు చేశామని, హామీగానీ, చర్యలు గానీ లేవన్నారు. రానున్న ఎన్నికల్లో తాము ఓటు హక్కును వినియోగించు కోవద్దని నిర్ణయించుకున్నామని తెలిపారు. డంప్‌యార్డును తరలిపు హామీ ఇవ్వాలన్నారు. మునిపల్లి పణీత, సరళ, భాగ్యలక్ష్మి, శోభ, శ్యామల, సుమతి, అన్నపూర్ణ, శ్రీలత, పద్మ, లావణ్య పాల్గొన్నారు.



ఇంటింటికీ పోస్టర్ అంటిస్తూ నిరసన తెలుపుతున్న కాలనీ మహిళలు

ఘనంగా బోనాల ఉత్సవాలు



పూసాలలో బోనాలతో మహిళలు

సుల్తానాబాద్, జూన్ 18: (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ విలీన గ్రామమైన పూసాలలో బుధవారం ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవమైన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆదే విధంగా పోచమ్మ తల్లికి కూడా బోనాలు సమర్పించారు. పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుర్రాల మల్లేశం ఆధ్వర్యంలలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాల వేడుకలలో భాగంగా ఈ ఉత్సవాలను నిర్వహించినట్లు మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్, కార్యదర్శి కంకనాల సతీష్, మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, సొసైటీ డైరక్టర్లు లక్ష్మయ్య, కనకయ్య, భూతగడ్డ కనుకయ్య, లక్ష్మీనారాయణ, రవి,శ్రీను, కంకణాల అశాలు, ఉస్తెం రవి, సిద్ధ తిరుపతి గుర్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● **కమాన్‌పూర్** : మండలంలోని జూలపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మతల్లి బోనాలు బుధవారం అంగరంగ వైభవంగా ముదిరాజ్ కులస్థులు నిర్వహించారు. ప్రతి వర్షాకాలం ముందు గ్రామంలో డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మ వారికి బోనాలు సమర్పిస్తారు. ఈ యేడు వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి, పంటలు పండాలని అమ్మవారికి మెక్కులు చెల్లించుకున్నారు.



జూలపల్లిలో బోనాలతో గీత కార్మికులు

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు వేళాయె



● రాష్ట్ర వ్యాప్తంగా 8 యూనివర్సిటీల్లో దరఖాస్తుకు షెడ్యుల్ విడుదల ● జూలై 17 వరకు తుదిగడువు

గణేశ్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రఖ్యాత ఎనిమిది యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. కామన్ పోస్టు గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 (టీజీపీసీజీఈటీ-2025)గా పిలుస్తారు. జూన్ 18 నుంచి జూలై 17 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులందరూ తమకు ఇష్టమైన సబ్జెక్టుల్లో పీజీ కోర్సులను అభ్యసించవచ్చు.

మీ కోసం...

ఎనిమిది వర్సిటీలకు ఒకే దరఖాస్తు

రాష్ట్రంలోని అన్ని ప్రధాన వర్సిటీల్లో పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించేందుకు ఉస్మానియా వర్సిటీయే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోంది. గతంలో ఏ వర్సిటీకి ఆ వర్సిటీ ప్రవేశ పరీక్షను నిర్వహించేవారు. కొన్నేళ్లుగా ఉస్మానియా వర్సిటీ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తోంది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ, వరంగల్ కాకతీయ, నిజామాబాద్ తెలంగాణ, నల్లగొండ మహాత్మాగాంధీ, మహబూబ్నగర్‌లోని పాలమూరు, కరీంనగర్ శాతవాహన, హైదరాబాద్‌లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీలకు కామన్ ఎంట్రెన్స్ టెస్టు నిర్వహిస్తారు.

కోర్సుల వివరాలు

పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, అరబీ, ఇస్లామిక్ స్టడీస్, ఉర్దూ, రాజనీతిశాస్త్రం, ఎకానమిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, సోషియాలజీ, ఎంఎస్‌ఐఎస్సీ, ఎంకామ్, ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఫిజిక్స్ బాటనీ, జువాలజీ, మైక్రోబయోలజీ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, ఎంఈడీతో పాటు ఇతర పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారు. వీటితోపాటు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులైన ఎంఎస్సీ కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ, ఎంబీఏతో పాటు ఇతర కోర్సులు ఉన్నాయి.

కంప్యూటర్ పరీక్ష

కంప్యూటర్ బేస్డ్ పరీక్ష (సీబీటీ) నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రముఖ పట్టణాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఎంపిక చేసుకున్న సబ్జెక్టుల్లో డిగ్రీ సిలబస్ ఆధారంగా ప్రశ్నాలు ఉంటాయి. మెరిట్ కం రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

అపరాధ రుసుంతో గడువు

జూలై 24 వరకు రూ.500 అపరాధ రుసుము తోనూ, జూలై 28వ తేదీ వరకు రూ.2వేల అపరాధ రుసుముతోనూ దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం కల్పించారు. జూన్ 24 వరకు గడువు విధించారు.

దరఖాస్తుకు వెబ్‌సైట్‌లు

https://www.osmania.ac.in/cpget.tsche.ac.in 2025లో దరఖాస్తులు సమర్పించాలి. నిర్ణీత ఫీజులను చెల్లించాలి. హాల్ టికెట్ వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. కోర్సులు, ఫీజులు, హాస్టల్ వసతితోపాటు సమగ్ర వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.





వెండిపతకం సాధించిన కూనకిషన్

జాతీయ అర్చరీలో ఆర్టీసీ ఉద్యోగికి వెండిపతకం

భగత్‌నగర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లో జరిగిన జాతీయ స్థాయి అర్చరీ పోటీల్లో ఆర్టీసీ జోనల్ వర్క్ షాప్ కరీంనగర్ ఉద్యోగి కూన కిషన్ వెండి పతకం సాధించారు. ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగిన అర్చరీ జాతీయ స్థాయి పోటీల్లో 50 మీటర్లలో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా కిషన్‌ను ఆర్టీసీ వర్క్ షాపు వర్క్ మేనేజర్ ప్రణీత్, అసిస్టెంట్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, సురేందర్, ఎంఎఫ్ నందు, సూపర్ వైజర్స్ అభినందించారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కొండగట్టు అంజన్న సన్నిధిలో జ్యేష్ఠాభిషేకం

108 కళశాలతో ప్రత్యేక పూజలు

మల్యాల, జూన్ 18(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో బుధవారం జ్యేష్ఠాభిషేకాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వ హించారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం 108 కళశాలతో స్వామి వారికి అభిషేకం చేశారు. ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, జితేంద్రప్రసాద్, రఘు, ఉపప్రధాన అర్చకులు చిరంజీవి, ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు తదితరులు ఉన్నారు.

సంతలో ట్రాఫిక్ చింత

వెల్గటూర్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): వెల్గటూర్ మండల కేంద్రంలో జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా ప్రతీ బుధవారం నిర్వహిస్తున్న సంతలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు, వివిధ రకాల వస్తువులు, బట్టలు అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నారు. ఇరువైపులా చిరు వ్యాపారులు కొట్లు ఏర్పాటు చేసుకోవడంతో రోడ్డు కొంత ఇరుకుగా మారుతోంది. భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినపుడు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీనితో కూరగాయలు తదితరాలు కొనుక్కోవడానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంత రోజు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా పోలీస్ సిబ్బంది నియమించాలని ప్రజలు, వాహనదారులు, చిరు వ్యాపారులు కోరుతున్నారు.




వెల్గటూర్ సంతలో ట్రాఫిక్ ఇబ్బందులు

ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ

ఎల్లారెడ్డిపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : ఐదేళ్లలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేసి ప్రత్యేకంగా పరిశీలించాలని జిల్లా వైద్యాధికారి రజిత సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకా పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న టీకా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. టీకా వేసిన తర్వాత రెండు గంటలపాటు ప్రత్యేకంగా పరిశీలించడంతో పాటు రెండు రోజులు వైద్య సిబ్బంది చిన్నారి ఆరోగ్యంపై ఆరా తీయాలన్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని రజిత హెచ్చరించారు. ఆమె వెంట డీఐవో సంపత్‌కుమార్, ప్రోగ్రాం అధికారి నహీంజహన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

రెండో రోజు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన..



ఆందోళన చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : తమను అన్యాయంగా విధుల నుంచి తొలగించారని పేర్కొంటూ ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఎదుట అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన రెండో రోజు బుధవారం కొనసాగించారు. ఉదయమే పాఠశాల ఎదుట బైఠాయించారు. తమను న్యాయం జరిగే వరకు ఇక్కడ నుంచి కదలబోమని భీష్మించుకు కూర్చున్నారు. సమాచారం అందుకున్న గిరిజన నాయకులు వారికి మద్దతు పలికి ప్రిన్సిపాల్ మంజీద్‌తో చర్చించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించామని స్పష్టం చేశారు. కలెక్టర్ వద్దకు వెళ్లి విన్నవించుకోవాలని సూచించారు. దాంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. పదిహేను ఏళ్లు విధులు నిర్వహించిన తమను తొలగించడం అన్యాయమని వాపోయారు. న్యాయం చేయాలని వేడుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని గిరిజన నాయకులు పేర్కొన్నారు.

గుండెపోటుతో సెర్ప్ సీసీ మృతి

ఇల్లంతకుంట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సెర్ప్ సీసీగా పనిచేస్తున్న మంద సదయ్య(50) గుండెపోటుతో మృతిచెందాడు. సహచర ఉద్యోగులు తెలిపిన వివరాల ప్రకారం.. సదయ్య కరీంనగర్ జిల్లా గట్టుదుద్దెనపల్లి గ్రామంలో ఉంటూ ప్రతిరోజు ఇల్లంతకుంట మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. తొమ్మిది సంవత్సరాలుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న సదయ్య నెలరోజుల నుంచి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరాడు. మంగళవారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో మృతిచెందాడు. సీసీ మృతిపై మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

హాస్టల్ వార్డెన్‌కు సన్మానం

సిరిసిల్ల క్రైం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హాస్టల్ వార్డెన్‌గా నియామకమైన ప్రదీప్‌కుమార్‌ను సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రదీప్ కుమార్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తుండగా కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్టల్ వార్డెన్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి టి. వెంకటి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

సిరిసిల్ల రూరల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం పట్టణంలోని స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కోమాకుల అంజనేయులు, శ్రీపతి కాశీరాంలు నోటుబుక్స్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, అమ్మఆదర్శ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ అరుకాల లావణ్య, బొజ్జ సత్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు పోన్నం నవీన్, గుండెల్లి గోపీ, దుబాల సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, నందిని, ప్రవళిక, చందన, కరుణ పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే ఆరోపణలు

కోనరావుపేట, జూన్ 18 (ఆంధ్రజోతి) : అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహరావు కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేస్తున్నారని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. సుద్దాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కచ్చకాయల బాల్‌రెడ్డి, ఉప్పుల గంగయ్య, బోడ్డు రమేష్, బుర్ర రమేష్, ఎరవెల్లి విజయ్, వంగాల శ్రీనివాస్, పల్లి బుచ్చిరాములు, డి దేవయ్య, సుంరి రేడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కోనరావుపేట జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలంలోని గొల్లపల్లి, వట్టిమల్ల గ్రామాల్లో టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను బుధవారం మండల వైద్యాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి 12 మందిని చెస్ట్ ఎక్స్‌రే కోసం మెడికల్ కళాశాలకు 15 మంది తేమడ శాంపిల్‌లను,సిరిసిల్ల ల్యాబ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మెర్సీరషీద్, టీబీ సూపర్ వైజర్ జేత్య, ఎంఎల్‌హెచ్‌పి అరుణ్ చందు, చందు, ఏఎన్ఎం జ్యోతి, ఆశలు పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు వితరణ

గంభీరావుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974-75 చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు మధ్యాహ్న భోజన ప్లేట్లు విద్యార్థులకు వితరణగా బుధవారం అందజేశారు. పూర్వ విద్యార్థులైన ముచ్చర్లకు చెందిన వంగ లింగారెడ్డి, లింగన్నపేటకు చెందిన రాఘవేంద్రరావు జ్ఞాపకార్థం భార్య విమల, కుమారుడు మోహన్ విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అశోక్, అంజనేయులు, పాల్గొన్నారు. విద్యార్థులకు ప్లేట్లను అందజేసినవారి సేవా దృక్పథాన్ని ఎంఈవో గంగారాం కొనియాడారు.

యాదవ సంఘం కార్యవర్గం

గంభీరావుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట శ్రీ మల్లికార్జున యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొక్కు బాలమల్లు, ఉపాధ్యక్షులుగా యారవేణి మల్లేశం, పిల్లి మల్లయ్య, కార్యదర్శిగా రాజం పర్శరాములు, సహాయ కార్యదర్శిగా పిల్లి బాలయ్య, కోశాధికారిగా రాజం పర్శరాములు, సలహాదారులుగా పిల్లి గంగయ్య, అంబటి అనిల్, పిల్లి మహేష్, యారవేణి మహేష్ లను ఎన్నుకున్నారు.

బండపల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్..

చందుర్తి జూన్ 18 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీపై ప్రజలకు అవగాహన కల్పించారు. వంద మందికి పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌హెచ్‌పీ నవ్య జ్యోతి, ఏఎన్ ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

- 17వ పోలీస్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్ - ప్యూరిఫయర్, విద్యాసామగ్రి పంపిణీ



విద్యార్థులతో బెటాలియన్ పోలీసులు

సిరిసిల్ల రూరల్, జూన్ 18 (అంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలందరిని తల్లిదండ్రులు చేర్పించాలని 17వ పోలీస్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్ కోరారు. సిరిసిల్ల అర్బన్ పరిధిలోని సర్దాపూర్‌లోని 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేష్ ఆదేశాల మేరకు బుధవారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ప్యూరిఫయర్ మిషన్‌తోపాటు విద్యార్థులకు విద్యాసామగ్రిని మండల విద్యాధికారి దూస రఘుపతితో కలిసి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్‌లు పంపిణీ చేశారు. బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రామ్-అంజలి దంపతులు కుమార్తె లక్ష్మీవర్థిక పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందించగా బెటాలియన్ పోలీస్‌లు సిబ్బంది నోట్‌బుక్స్ పెన్నులు, పరీక్షల ప్యాడ్‌లు, వాటర్ బాటిల్స్‌లను ఇతర సామగ్రిని అందించారు. అదేవిధంగా బెటాలియన్ పోలీస్ క్రికెట్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫయర్ మిషన్‌ను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్ మాట్లాడుతూ సర్దాపూర్ ప్రభుత్వ పాఠశాలకు బెటాలియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అలాగే సర్దాపూర్ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం అందిస్తామన్నారు. మొదటి విడతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలను అదర్శంగా ఎంచుకుని పాఠశాలకు రంగులు వేయడంతో విద్యార్థుకలు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్యూరిఫయర్ మిషన్‌ను అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ క్రికెట్ టీం నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లక్ష్మీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, పోలీస్ అర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి..



లాల్‌సింగ్ తండాలో చిన్నారులతో లక్ష్మీరాజం

వీర్నపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు అడవిపదిర, గర్జనపల్లి, లాల్‌సింగ్ తండా, రంగంపేట, ఎర్రగడ్డ తండా, కంచర్ల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే ఉన్న చిన్నారుల తల్లిదండ్రులను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కేంద్రాల్లో సరఫరా అవుతున్న సరుకులను పరిశీలించి, విద్యార్థుల నమోదు శాతం వివరాలను అంగన్‌వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రతిరోజు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. చిన్నారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట అంగన్వాడి సూపర్వైజర్ సంతోషిణి, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆరు నెలలుగా తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం



మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం

కోనరావుపేట, జూన్ 18 (అంధ్రజ్యోతి) : టీచర్, ఆయా లేక ఆరు నెలలుగా ఓ అంగన్‌వాడీ కేంద్రం మూతపడింది. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. కోనరావుపేట మండలంలోని కొలనూర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్, ఆయా లేని కారణంగా ఆరునెలల నుంచి అంగన్‌వాడీ కేంద్రం మూతపడింది. వార్డు పరిధిలో దాదాపు 20 నుంచి 30మంది ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు ఉన్నారని, వారికి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ఎలాంటి సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పీఎం పోషణ్, సప్లమెంటరీ న్యూట్రిషన్ స్కీం ద్వారా మహిళలు, చిన్నపిల్లల్లో పోషకాహార లోపాన్ని, రక్తహీనత రూపుమాపేందుకు ఈ అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఓ ఘటన వల్ల అంగన్‌వాడీ టీచర్‌ను ఆయాను అధికారులు సస్పెండ్ చేశారు. దీంతో ఆరు నెలలుగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2 మూత పడింది. ఒకటవ అంగన్‌వాడీ సెంటర్ సునీత ద్వారా పిల్లలకు, మహిళలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుంది. కానీ అంగన్‌వాడీ సెంటర్ మాత్రం మూసివేసి ఉంచారు. ఇటీవల గ్రామస్థులు గ్రామపంచాయతీ పరిధిలో సమావేశమై సంబంధిత అధికారులు ఆయాను, టీచర్‌ను ఏర్పాటు చేసి మూసివేసిన అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రారంభించాలని కోరుతున్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలి



పురస్కారం అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

కోనరావుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కచ్చకాయల బాల్‌రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు మెమొంటోలను సొంత ఖర్చుతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇష్టంతో చదివినప్పుడు ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మంజుల దేవి, ఉపాధ్యాయులు మహేష్ రెడ్డి, రవి, గంగాధర్, కె మల్లయ్య, భూమేష్, గోవర్ధన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ ,సంతోష్, నీరజ, శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు కాశవిని మహేష్ లక్ష్మి, ఎర్రవెల్లి నాగరాజు, విజయ్, దేవయ్య, ఉప్పల గంగయ్య, పల్లి బుచ్చి రాములు, బంగాళా శ్రీనివాస్, మంగళగిరి శ్రీనివాస్, బుర్ర రమేష్, డి సామిల్, శంకర్ రెడ్డి, బొడ్డు రమేష్ తదితరులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

చందుర్తి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని చందుర్తి ఎస్ఐ రమేష్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహన ధ్రువీకరణ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఏడుగురు విద్యార్థుల ఎంపిక

ఎల్లారెడ్డిపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం మండల కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ఏడుగురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశామని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మనోహరచారి బుధవారం తెలిపారు. పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన ఏడుగురిని జిల్లా స్థాయికి ఎంపిక చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అక్బర్, శ్రీనివాస్, సునంద, దివ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎల్లారెడ్డిపేటలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్‌లో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : రైతు భరోసా డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్నదాతల అభ్యున్నతికి పాటు పడుతోందని అన్నారు. సకాలంలో ధాన్యం డబ్బులు జమ చేయడంతో పాటు పంట పెట్టుబడి డబ్బులను అందించి రైతు ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. కార్యక్రమంలో నర్సయ్య, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, సాహెబ్, గౌస్, బాపురెడ్డి, భూపాల్ రెడ్డి, గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, తిరుపతిరెడ్డి, రవీందర్, బాబు, బుచ్చాగౌడ్, మల్లారెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కెకె మహేందర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేశామని, అలాగే రైతు పెట్టబడికి గతంలో ఇచ్చిన విధగా గుట్టలకు, రాళ్లకు, వెంచర్‌లకు, రప్పలకు కాకుండా సాగు చేసే వారికి అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున ర్యాలీ తీశారు.

ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ తలారి రాణినర్సింలు, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఎంపీ టీసీ గుండెల్లి శ్రీనివాస్, కిషన్‌రావు, ఒరగంటి తిరుపతి, ఉచ్చిడి బాల్‌రెడ్డి, శీల ప్రశాంత్, మిరుదొడ్డి భాను, ఏదూనూరి భాను, రంజాని నరేశ్, తాళ్ల విజయ్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, హమాలీ రాజు, మామిండ్ల అంజనేయులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ బాధ్యతలు లబ్ధిదారులకే..

(5వ పేజీ తరువాయి)

సిరిసిల్ల మండలంలో 2,052 ఇళ్ల లక్ష్యాన్ని పూర్తిచేశారు. ముస్తాబాద్‌లో 702 ఇళ్లకు 429 ఇళ్లు, తంగళ్లపల్లిలో 549 ఇళ్లకు 110 ఇళ్లు, ఎల్లారెడ్డిపేటలో 490 ఇళ్లకు 320 ఇళ్లు, గంభీరావుపేటలో 476 ఇళ్లకు 371 ఇళ్లు, వీర్నపల్లిలో 160 ఇళ్లు మంజూరుకాగా 50 ఇళ్ల నిర్మాణం ప్రారంభించి ఒకటి కూడా పూర్తికాలేదు. ఇల్లంతకుంటలో 340 ఇళ్లకు 184 పూర్తి చేశారు. వేములవాడ రూరల్ మండలంలో 1080 ఇళ్లకు 80 ఇళ్లు పూర్తికాగా, వేములవాడ అర్బన్‌లో 800 ఇళ్లకు ఇప్పటి వరకు ఒకటి కూడా పూర్తి కాలేదు. కోనరావుపేట మండలంలో 92, చందుర్తిలో 45, రుద్రంగిలో 35 ఇళ్లు, బోయినపల్లిలో 65 ఇళ్లు మంజూరైనా ఇప్పటి వరకు నిర్మాణాలు ప్రారంభం కాకుండానే లబ్ధిదారుల్లో నిరాశ నింపింది. ప్రధానంగా వేములవాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తిగా నిరాశనే కల్పించింది. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే సగం కూడా పూర్తి కాలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం మంజూరైన ఇళ్లలో ఇప్పటివరకు ప్రారంభం కాని ముస్తాబాద్‌లో 175 ఇళ్లు, తంగళ్లపల్లిలో 178 ఇళ్లు, ఎల్లారెడ్డిపేటలో 106 ఇళ్లు, గంభీరావుపేటలో 43 ఇళ్లు, వీర్నపల్లిలో 87 ఇళ్లు, ఇల్లంతకుంటలో 156 ఇళ్లు, వేములవాడ రూరల్‌లో 1000 ఇళ్లు, వేములవాడ అర్బన్‌లో 656 ఇళ్లు, కోనరావుపేటలో 92 ఇళ్లు, చందుర్తిలో 45 ఇళ్లు, రుద్రంగిలో 35 ఇళ్లు, బోయినపల్లిలో 65 ఇళ్లు టెండర్లు పూర్తయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలపై నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం అవుతోంది.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో వస్తున్న మహిళలు

ఇల్లంతకుంట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రహీంఖాన్‌పేట పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మున్నూరుకాపు, ముదిరాజ్, రజక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బోణాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘ నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని గాలిపెల్లి శ్రీరేణుకాదేవి ఉత్సవాల్లో భాగంగా బండ్ల ప్రదక్షిణ ఘనంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆలయం చుట్టూ బండ్లను తిప్పారు. గాలిపెల్లితో పాటు జవారిపేట, నర్సక్కపేట, తాళ్ళపెల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు తమ వాహనాలను ఆలయం చుట్టు త్రిప్పడానికి పోటీపడ్డారు. రేణుకాదేవికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

విద్యార్థులు ఆటలపై మక్కువ పెంచుకోవాలి

ఇల్లంతకుంట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఆటలపై మక్కువ పెంచుకోవాలని ఎంపీడీవో శశికళ సూచించారు. మండలంలోని గాలిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం జరిగిన స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్షను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు అన్నారు. స్పోర్ట్స్‌స్కూల్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులు తమకు నచ్చిన ఆటలో ఉత్తములుగా మారుతారని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయిణి మేకల పావని, వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్‌రావు, సాన బాబు, రాజు, సాబీర్, మామిడి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి అనీల్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం కోసం స్థల పరిశీలన



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

చందుర్తి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. మూడపల్లి గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో క్రికెట్ స్టేడియం కోసం 6నుంచి 7ఎకరాల వరకు ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ క్రీడాప్రాంగణంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ఎస్‌పీటీజీ చైర్మన్ శివసేనరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి వి.శ్రీధర్, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఎం రాందాస్ ఉన్నారు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

కోనరావుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మండల బీజేపీ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం పెద్దమ్మ గుడి ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు భైరగొని సురేష్, బొల్లారం తిరుపతి, బర్కం రమేష్, సురభి సురేష్ రావు, కర్నలకిట్టి స్వామి ,మామిడిపల్లి, లోకుర్తి శంకర్. పల్లిమక్త జిన్నా, రమేష్, గుంటి పర్శరాములు, చెప్యాల శంకర్, ఎక్కలదేవి వేణు కార్యకర్తలు పాల్గొన్నారు.

శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

రుద్రంగి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ నాయకులు పరిశిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఏమైన సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, తర్రె లింగం, భైరి గంగమల్లయ్య, పల్లి గంగాధర్, స్వర్గం పరందామ్, సూర యాదయ్య, దయ్యాల శ్రీనివాస్ , అక్కనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా మురుగు కాలువలు



రుద్రంగిలో నిండిన డ్రైనేజీ

రుద్రంగి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారిలో ఆయ్యప్ప ఆలయానికి వేళ్లే దారి సమీపంలో గల డ్రైనేజీ పూర్తిగా నిండి మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దుకాణ సముదాయాల వద్ద దుర్గంధం వెదజల్లుతోంది. పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ వల్ల దోమలు తీవ్రం కావడంతో రోగాల బారినపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.